-సన్నగా చీకటి.

వరండాలోకి నడిచి గోడమట్టూ నిలువుగావున్న చువ్వలమీద చేతులాన్చి చూస్తూ నిలబడింది రత్న.


ఎదురుగా ఎంత పెద్దమేడో.

ఇంటిముందు కావాలని ఎవరో నిలబెట్టి నట్టు అంతెత్తు పెరిగిన అశోక వృక్షాలు, గుప్పపిట్టల్లాంటి కార్లు.

చాలసేపు అలాగే చూస్తూ నిలబడింది

# డాబా-ఇల్లు

ప్రయాగరామకృష్ణ



"నాన్నారు ఇప్పుడే వస్తాను. ఒక్క క్షణం ప్లీజ్.'

రత్న అటే చూస్తోంది. అతను కార్లోంచి కిందకు దిగి లోపలికి వెళ్తూ వాళ్ల నాన్న గారితో అంటున్నాడు.

'ఉంటారులే హడావిడేంలేదు. నువ్వు ముందు టిఫిన్‌చేసి వెళ్దువుగాని రా' అంటోంది వాళ్లమ్మ మేడమీద నుంచి.

ఆ అబ్బాయి పేరు 'రవి' కాబోలు.

నిన్న ఎవరో ఆ పేరుపెట్టి పిలుస్తున్నారు.

'రత్నా, నడిమింట్లో ఇంకా దీపం పెట్ట లేదూ' అమ్మ వంటింట్లోంచి అరుస్తోంది.

'వస్తున్నాను అమ్మా' అంటూ వెళ్లి లాంతరు ముందేసుకుని తుడుస్తోంది

'ఎంచక్కా రవీ వాళ్లింట్లో అయితే ఇంటినిండా దీపాలే' మనసులోనే అనుకుంది రత్న.

రత్న గుండెల్లో గుబులు.

ఏవేవో ఆలోచనలు.

అమ్మ నాన్న తనుగాక ఇంకా ముగ్గురు పిల్లలు. నాన్నగారికి నాలుగునెలలకోసారి జీతం ఇస్తార్ట అదేం ఉద్యోగమో మరి. నాన్నగారు మంచివాడని అందరూ అంటారు కాని, మూణ్ణెల్లకో ఊరు మారుస్తుంటారు ఆయన్ని ఏ ఊళ్ళోనూ శాంతంగా జీవితాన్ని గడపనివ్వరు. నాన్నగారు మొన్నటివరకు కనగాల స్కూలుకి హెడ్‌మాష్టర్‌గా వుండే వారు. ఇప్పుడు మళ్ళీ ఇంతలోనే మార్పు. ఏ ఊళ్ళోనూ సొంతంగా ఒక్క సంవత్సరమైనా పని చేయనివ్వడంలేదు ఆయన్ని.

ఓ ఊళ్ళో మునసబునుంచి పారిపోవాల్సొచ్చింది. వాళ్ళబ్బాయిని పాస్ చేయించనందుకు.

మరోఊళ్ళో అయితే స్కూల్లో పేకాటాడుకోనివ్వడంలేదని ఆ ఊరి మోతుబరి రైతులంతాకలిసి పట్టుబట్టి పట్నమెళ్ళి నాన్నగారిని ట్రాన్స్ఫర్ చేయించారు. ఇలా ఏదో ఒక మిషమీద ... మరిప్పుడిక్కడ్నించి ఇంకెక్కడికెళ్ళాలో ...

వీటివేటికి భయపడలేదు నాన్నగారు. కాని అమ్మే అంటుంది అప్పుడప్పుడు. 'పోనీ మీకు మాత్రం అంత పట్టుదలేమిటండీ చూసీ చూడకుండా పోకూడదూ' అని.

'ఏం నేనెందుకుండాలలా నా బాధ లేమిటో నాకుతెలుసు. పిల్లల్ని తీర్చి

వలినావాడ్ని నేను వాళ్ళు నాశనమై పోతూ వుంటే చూస్తూ వూరుకోలేను. ఈ ఇంగితం వాళ్ళకుండాలి నాకుకాదు'

ఆయన ఆదర్శాలు ఆయనవి.

రత్న లాంతరు ముందేసుకుని పొగబారిన గ్లాసు తుడుస్తోంది, తుడిచి లాంతరు వెలిగిద్దామని అగ్గిపెట్టె తీసింది. అందులో ఒకేఒక పుల్లవుంది. అదికూడ వెలిగినట్టే వెలిగి ఆరిపోయింది రత్నకేంచేయాలో తోచ లేదు ఇంట్లో ఇంకో అగ్గిపెట్టెకూడ వున్నట్టు లేదు. అలాగే లాంతరుముందేసుకుని కూర్చుంది.

వెలిగి ఆరిపోయిన అగ్గిపుల్లమీద కోపం

సమయానికి ఇంకో అగ్గిపెట్టెకూడ ఇంట్లో లేనందుకు కోపం.

కరెంటు లైట్లు లేకుండా ఎండా వాన గాలి ఏదిబడితే అది యథేచ్ఛగా ఇంట్లో కొచ్చేటట్లు ఇల్లు కట్టించినందుకు ఇంటాయన మీద కోపం.

తన మీద తనకే కోపం.

తన చదువు మధ్యలోనే ఆగిపోయింది. నిండా స్కూలుఫైనలు కూడ కాకుండానే చదువు మానిపించే రోజున తనేమైనా అనుకుంటుందని బోలెడు కష్టాలు సుఖాలు కలబోసి ఇంత పెద్దకూడిక చెప్పింది అమ్మ. తనేం మాట్లాడలేదు. ఎనిమిదవ తరగతితోనే ఆగిపోయింది తన చదువు. ఆగిపోయి కూడ మూడేళ్ళవుతోంది. ఇప్పుడు తనకు పదహారేళ్ళు. ఈ మూడేళ్లనుంచీ తనకు తెలీకుండానే జీవితంతో రాజీ పడటం అలవాటైంది.

నాన్నగారు ఈ ఊరు బదిలీ అయివచ్చిన తరువాత రాజారావుగారు ఈ ఇల్లు చూపించారు పాతిక రూపాయలకి. అంతకు మునుపెవరూ ఈ ఇంట్లో వున్నట్టులేదు. పాడుబడ్డట్టుంది. కాని, పాతిక రూపాయలకు ఇంతకుమించి మరో ఇల్లేదీ ఈ ఊళ్లో దొరకదని తెలిన తరువాత ఈ ఇంట్లోనే చేరక తప్పిందికాదు రాజారావుగారు ఇలాంటి ఇంట్లోనే వుంటున్నార్ట ముప్ఫయి రూపాయలు అద్దిచ్చి. 'తప్పదమ్మా. సర్దుకోవాలి అంతే' అన్నారు ఆయనా నాన్నగారి స్కూల్లోనే పనిచేస్తున్నారు. చేరిన మొదటి రోజునే చూసింది తను ఇంటెదురిడాబాని.

ఈ ఇంటికి ఆయింటికి ఎంత తేడాయో.

ఆ యింట్లో వుంటున్న రవీవాళ్ళనాన్నగారు పెద్ద ఆఫీసర్ట, రాజారావుగారే చెప్పారు.

'ఆయనీ వూరొచ్చి నాలుగేళ్లే అయినా, ఊరు ఊరంతా ఇప్పుడు ఆయన చేతుల్లో వుందిట. ఆయన్ను కాదనుకుని ఊళ్లోనూ, ఊరికి చుట్టుపక్కలా ఏ కాంట్రాక్టరు నాలుగు డబ్బులు చేసుకోలేడ్ట. ఊళ్లో రోడ్లన్నీ ఆయనవి ఊరి చివర కాలవమీద వంతెనా ఆయనవి. ఊరవతల ఊరు రెండుగా చీలిపోయేచోట వున్న సరుగుడు చెట్లూ ఆయనవి అయితే సర్కారు నెంబర్లుంటాయి వాటి మొహాన గాటుపెట్టి ఎక్కడో. అందువల్ల అవి ప్రభుత్వంవాళ్ళవని నామకా అనుకోవాలి మనం. కాని, పాపం వాటిని ఆయన తనసొంత


నెలకు రు.500 సంపాదించండి

ఫొటోగ్రఫీ టీచర్ రు. 5, ఎలెక్ట్రిక్ గైడు రు. 10, వివాహజీవితం 100 బొమ్మలతో రు. 6, టైలరింగు మరియు కట్టింగు రు. 6, డ్రాయింగ్ & పెయింటింగు రు. 8, మెడికల్ సెక్సు గైడు 88 బొమ్మలతో రు. 8, 350 ఎంబ్రాయిడరీ డిజైన్స్ రు. 8, ట్రాన్సిస్టర్ రేడియో గైడు రు. 5, హిందీ స్వబోదిని రు. 5, సబ్బు తయారీ రు. 5. ఒక్కొక్కటి పోస్టేజి రు. 1—50

ILFA BOOK DEPOT
25 Aligarh.


దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్)లిమిటెడ్
మదరాసు-17

ఐటెక్స్-మాట్ ఫినిష్ తిలకము
నాణ్యతను పరిశోధించి
వ్యత్యాసమును చూడండి

ఐటెక్సు మాట్ ఫినిష్ (EYETEX MATT FINISH) తిలకము మీ మృదువైన చర్మమునకు సరియైనది. మీ అందమును ప్రజ్వలింపజేయును. అనేకమైన మంచి రంగులలో, చర్మమునకు హాని కలగని మంచి సువాసన ద్రవ్యములతో జేయబడినది.

ఇది ఔషధములు మరియు అలంకార వస్తువుల యాక్టు మరియు రూల్సు ప్రకారము - విజ్ఞాన పూర్వకముగా తయారుచేయబడినది.

ఒక్కొక్క ట్యూబులోను 50% ఎక్కువ తిలకము అదే ధరకు దొరకుటచే చాల పొదుపైనది.







33 సంవత్సరముల అనుభవము వేరు విధముగ వుండుటకు వీలులేదు.

ARAVIND LABORATORIES MADRAS-600 033

వాటికంటే మిన్నగాచూసుకుంటాడు' రాజారావుగారు యింకా ఏవేవో చాలా చాల చెప్పారు.

'ఇంకా దీపం వెలిగించటం కాలేదుటే'

రత్న ఉలిక్కిపడింది.

'లేదు. అగ్గిపెట్టెలో పుల్లలయిపోయాయి'

'బాగానే వుంది. మరిందాకటి నుంచీ నువ్వేంచేస్తున్నట్టు.'

తనేంస మాధానం చెప్పలేదు. వంటింట్లో వున్న కొడుగుడ్డు దీపం తీసుకొచ్చి రెండు గదులకీ మధ్యన మండిగంమీద పెట్టింది.

రత్న వీధిగుమ్మంలోకొచ్చి నిలబడింది. ఎవరన్నా వచ్చి కబుర్లు చెప్తే బాగుండు. పోనీ, తనే వెళితే. ఎదురింటి వాళ్ళింటికెళ్ళాలనుంది. కాని, ముక్కు మొహం తెలియకుండా ఎలా వెళ్ళటం.

తను చూడనేలేదు రాజారావుగార్ని. ఆయ వొచ్చి 'నాన్నగారున్నారా అమ్మా' అని అడిగేంతవరకూ.

'లేరండి. ఇప్పుడే అలా దేవాలయంవరకూ వెళ్ళొస్తానని వెళ్ళారు'

'సరే' వెనక్కి తిరిగి వెళ్ళిపోతూ 'ఏమిటమ్మా అంత పరధ్యానం' అన్నారు. నవ్వి వూరుకుంది రత్న.

'కూర్చోండి ఇప్పుడే వచ్చేస్తారు.'

'ఆ యిల్లు, ఆ యింటిముందు చెట్లు, పిలిస్తే పలికే నౌకర్లు అంతడబ్బు అదృష్టం కదండీ' అంది ఎదురింటి డాబావైపు చూపిస్తూ రత్న చిన్నపిల్లలా అమాయకంగా.

రాజారావుగారు నవ్వుకున్నారు.

'నిజమే నమ్మా నవ్వగా రివటలా వుంటాడా ఆయన చూడడానికి కాని కళ్లతో నవ్వుతున్నాడో, పిడికిలితో ఎదుటివాడి ప్రాణాల్ని బిగిస్తున్నాడో తెలీదు మనకు. నిన్న మొన్నటివరకూ సన్నకారు రైతులకి, కూలీ జనానికి వందలకు వరదలు అప్పులిచ్చేడి వాళ్ళావిడ. పాపం పుణ్యాత్మురాలు వదిచ్చి వందకు రాయించుకున్నా అవసరాలకు అదుకుంటుండేది. ఈ ఊరొచ్చాకనే పంటకాలవ దగ్గర పదెకరాల మాగాణిపొలము రెండెకరాలు మెట్టపొలము కొన్నాడు వాళ్ళాయన ఆవిడ పేరున. ఇప్పుడెవరన్నా అడిగితే అది తన పుట్టింటి పసుపుకుంకుమంటుందావిడ.

అమాయకజనం. గొర్రెల్లాంటివాళ్ళు. ఏదిచెప్పినా నమ్ముతారు. నమ్మకం అలాంటిది,

రత్నకు పూర్తిగా అర్థంగాకపోయినా అసలేదో అర్థమైంది. ఈ ఊళ్ళోకూడ ఎక్కువరోజు లుండ్మామన్న నమ్మకం సన్నగిల్లుతోంది ఎందుకోనని.

'అమ్మా ఎట్లాగొట్లా డబ్బు సంపాదించాలి అనుకోవాలేగాని సవాలక్ష మార్గాలు. అలా అనుకునేవాళ్ళు ఏ ఒక్కదాన్నీ విడిచిపెట్టరు. ఉచ్చం నీచం లేడా వుండదు వాళ్లకి. పాపభీతి నీకు నాకు వాళ్లకేమిటి.'

'నిజమే'

నాన్నగారు ఎంతసేపటికి రాకపోవడంచూసి రాజారావుగారు వెళ్ళిపోయారు.

రత్నకంతా అయోమయంగా వుంది.

గాలి విసురుకి చెట్ల ఆకులు రాలి కింద పడ్డాయి.

త్వరలో
“మాయాజాలం
మతికట్టు”

వీండిన ఆకులు కింద పడితే ఆదోరకమైన చప్పుడు.

లేచి, నడిమింట్లోకెళ్ళింది.

దీపానికి దగ్గరగా వెళ్ళికూర్చుంది.

దీపం వెలుతురులో గోడ మీద తన నీడ తను కదుల్తున్నప్పుడల్లా అదీ కదుల్తోంది.

ఇంతలో మళ్ళీ ఏదో అలికిడి. వెళ్ళిచూసింది — నాన్నగారొచ్చారు.

వస్తూనే అమ్మను పిలిచి నీతినియమాలు పూర్వజన్మసుకృతాలు. అవి ఒకళ్ళు చెప్తే అబ్బేవికావు. ఎవరికివాళ్ళు ఆలోచించుకోవాల్సినవి. పిల్లి పాలు తాగుతూ తననెవరూ చూడలేదనుకుంటుంది. మన బతుకులూ అలాగే యేడ్చాయి. తెలిసికూడ తప్పు చేయడం. తెలిసి చేసినా తెలియక చేసినా ప్రతి తప్పు తన మూల్యం మాత్రం ముక్కుపిండి మరీ వసూలు చేస్తుంది.

అవినీతితో లక్షలు సంపాదించొచ్చు. అనుకున్నవాళ్ళు పైపైకి ఓహో అని పదిమంది తిరగొచ్చు కాని, అదంతా బూటకం పత్తి నూరాయి. నడు మనిషిని ఇట్టే అకర్షిస్తుంది. ఉమ్మెలాంటిదది. వేలు లక్షలు సంపాదిస్తాం. కాని ఏమిటి లాభం. వున్నట్టుండి ఏమన్నా ఈ పరువుని నష్టపోటు నుంచి ఎంచకొన్న ... ఏదో ఓ రోజున.

అందుకే నీతిగా బతకండర్రా అనడం.

నీతిగా బతికి తినే ముద్ద పిడికెడే కావచ్చు. పంచభక్ష్య పరమాన్నాలు కాకపోవచ్చు కాని, అదే ఒంటబట్టేది, నిన్ను మనిషిగా నిలబెట్టేది. నాన్న ఆవేశంగా చెప్తుంటే రత్న ఆయన ముఖంలోకి చూసోంది.

'ఎవరికీ జీతాలు బకాయిలు వుండటానికి వీల్లేదన్నారు. ప్రభుత్వం హుకుంకూడ జారీ చేసింది. అందుకు సంబంధించిన కాగితాలేనోకూడ సాయంత్రం టపాలో వచ్చాయి. ఇంక ఫర్వాలేదు' అన్నారు నాన్న అమ్మతో.

అమ్మను చూడాలప్పుడు మీరు — ఆ కళ్లల్లో ఎంత వెలుగో.

నాన్న భోంచేసొచ్చి చాపమీద కూర్చుని భజగోవింద శ్లోకాలు చదువుకుంటుంటే మళ్ళీ రాజారావుగారొచ్చారు. వస్తూనే 'ఇది మీకు తెలుసా? మీ ఎదురింటి ఇంజనీరుగార్ని ఉద్యోగంనుంచి తీసేసార్ట. ప్రభుత్వం వారు పసిగట్టి ఇల్లు సోదాచేస్తే కొంత డబ్బు, బంగారము ప్రామిసరీ నోట్లు ఇంకేవేవో దొరికాయంటున్నారు. అయినా ఏన్నాళ్ళు సాగుతాయి చెప్పండి ఆటలు' అని వచ్చి దగ్గరగా చాపమీద కూర్చున్నారు.

నిజమే! రాజా తలుచుకుంటే దెబ్బలకు కొదావా

మరునాడు తెల్లారి చూస్తే ఎదురింటి డాబా వెలవెలపోతోంది

రోజూ అక్కడ పడిగాపులుగాచే మనుషులేరిప్పుడు

పడిపడి దణ్ణాలు పెట్టేనారు అంతకంటే లేరు.

ఇంటి ముందు కార్లు లేవు; పోలీసు వారు తప్ప.

రత్న నవ్వుకుని దభాలున తలుపేసుకుని లోపలికెళ్ళింది.

ఎదురింటి డాబాకన్నా తన ఇల్లే బాగుంది తనకిప్పుడు.